శ్రీమతే నారాయణాయ నమః | జై శ్రీమన్నారాయణ ! | శ్రీమతే రామానుజాయ నమః

శ్రీమత్పరమహంస పరివ్రాజకులు

శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి మంగళాశాసనములతో

**శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామివారి 14వ చాతుర్మాస్య వ్రత సందర్భముగా**

## జప, తర్పణ, అర్చన, తదీయారాధనాత్మకముగా

# శ్రీమదష్టాక్షరీ మహామంత్ర కోటి జప యజ్ఞము



**తేది 04-08-2026 నుండి తేది 27-9-2026 వరకు**

**వేదిక: వీర రాఘవ రామానుజ కూటం - శ్రీరంగం**

రండి...! పాల్గొనండి...! తరించండి...!

మాధవ సేవగా - సర్వప్రాణి సేవ

శ్రీమతే నారాయణాయ నమ: జై శ్రీమన్నారాయణ ! శ్రీమతే రామానుజాయ నమః

## భగవద్ బంధువులారా !!

శ్రీస్తనాభరణం తేజః శ్రీరంగేశ్రయమాశ్రయే ।
చింతామణి మివోద్ధాన్తం ఉత్సంగే 2 నన్త భోగినః ॥

అపౌరుషేయమైన వేదమే అఖిల ధర్మాలకు మూలం. ఆ వేదాలకు ప్రణవమే ఆలవాలం. ఆ ప్రణవానికి ప్రాణమైన అక్షర త్రయానికి అర్థ వివరణమే అష్టాక్షరీ మంత్రం. అదే నారాయణ మంత్రం. శ్రీమన్నారాయణుడే నర - నారాయణులుగా తానే ఆచార్యుడై, తానే శిష్యుడై జగతికి బోధించిన మంత్ర రాజమిది. అచంచల తపస్సుతో నేటికీ బదరికా క్షేత్రంలో నరనారాయణులు పర్వత స్వరూపులై అనవరతం ఈ మంత్రాన్ని జపిస్తున్నారు. ఆ మంత్ర జప ఫలాన్ని జగత్తుకు ధార పోస్తున్నారు.

సర్వ దుఃఖ హరః శ్రీమాన్ సర్వ కామ ఫలప్రదః ।
సర్వ దేవాత్మకో మంత్రః తతో మోక్ష ప్రదఃనృణామ్ ॥

సర్వారిష్టములను తొలగించి, సకలాభీష్టములను ప్రసాదించే శ్రీకరమైన మంత్రమిది. సకల దేవతలకూ సదా జప్యమైనది. జపించువారికి మోక్షమును ప్రసాదించే మహా మంత్రము... అని వృద్ధ హారీత స్మృతి బోధిస్తోంది.

ఈ లోకంలో సకలైశ్వర్యములను పొందాలన్నా, పై లోకములైన స్వర్గాది సకల భోగములను పొందాలన్నా, ఆత్మజ్ఞానంతో ఆనందించాలన్నా, పరమాత్మ జ్ఞానంతో నిశ్రేయస సిద్ధిని పొందాలన్నా ... "మంత్రోయం సాధయిష్యతి" ఈ మంత్రమే సాధనము.

అట్టి అష్టాక్షరి మంత్రం చేత ప్రతిపాదింపబడే దైవం శ్రీమన్నారాయణుడు. ఆ శ్రీమన్నారాయణుడే ఆయా యుగాలలో రామ కృష్ణ ఇత్యాది అవతారాలను ధరించి జీవులను అనుగ్రహించాడు. ఈ కలియుగంలో ఆ స్వామిని ఆశ్రయించాలన్నా , ఆరాధించి తరించాలన్నా అర్చామూర్తి రూపంలోనే ఆశ్రయించగలం. భగవంతుని సృష్టిలో మొదటి అర్చారూపమే శ్రీరంగ నాథుడు. శ్రీరంగ నాథుడు వేంచేసి ఉన్న మంత్రరూపమైన ప్రణవాకార విమానం శ్రీరంగ క్షేత్రం.

పన్నిద్దరాళ్వార్లు కీర్తించిన పెరుమాళ్ శ్రీ రంగనాథుడు 30 రోజులు ధనుర్మాస వ్రతాని ఆచరించి గోదమ్మచేరిన స్థానమే శ్రీ రంగక్షేత్రం విశిష్టాద్వైత సిద్ధాంతాన్ని , శ్రీ సంప్రదాయ వైభవాన్ని లోకంలో ప్రవర్తింప చేసిన జగదాచార్యులు భగవద్రామానుజులు ఇప్పటికీ చరమ దేహంతో వేంచేసి ఉన్న క్షేత్రం శ్రీరంగ క్షేత్రం.

గతంలో శ్రీమద్ అష్టాక్షరీ మహా మంత్ర జప యజ్ఞాన్ని బదరీ లో బృందావనంలో మన ఆచార్యులైన శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి వారి మంగళాశాసనాలో మనమంతా కలిసి జరుపుకున్నాం ఈ సంవత్సరం కూడా లోకం బాగుండాలని మన ఆచార్యుల మంగళాశాసనాలతో పరమపూజ్య శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి వారి చుతుర్మాస్య సందర్భముగా 54 రోజులు శ్రీమద్ అష్టాక్షరీ మహా మంత్ర జప యజ్ఞాన్ని విశేషించి శ్రీరంగ క్షేత్రంలో మనమంతాకలిసి జరుపుంకుందాం

విశేషించి ప్రతినిత్యం అష్టాక్షరీ మంత్ర జప అనుష్ఠానంతో పాటు శ్రీలక్ష్మీనృసింహ నిత్య కళ్యాణ సేవలో కూడా భాగస్వాములమవుదాం!



శ్రీమతే నారాయణాయ నమ:      జై శ్రీమన్నారాయణ !      శ్రీమతే రామానుజాయ నమః

శ్రీశ్రీశ్రీ దేవనాథ రామానుజ జీయర్ స్వామివారు, తమ 14వ చాతుర్మాస్య వ్రతముగా శ్రీ అష్టాక్షరీ మహామంత్ర కోటి జప హవన క్రతువును ఆచార్య ఆజ్ఞగా సంకల్పించారు. ఈ క్రతువు కేవలం శ్రీ స్వామివారి తపోనుష్ఠానాలకు నెలవుగా మాత్రమే కాకుండా ఆచార్య సమాశ్రితులై, అష్టాక్షరీ మంత్రమును పొందినవారందరూ జపానుష్టానంతో ఈ క్రతువులో భాగస్వాములై తరించడం కోసం మంత్రసేతువును నిర్మిస్తున్నారు.

ఆచార్య ముఖతః ఈ మంత్రాన్ని పొందిన యావత్ ప్రపంచంలోని వారందరూ తమ తమ ప్రాంతములలోనే ఉండి ఈ యజ్ఞంలో భాగస్వాములు అయ్యే విధముగా ఈ సేతువును సంకల్పించారు.

భారతదేశంలోని వారందరికీ ప్రతినిత్యం ఉదయం గం॥ 7- 30 ని॥లకు లైవ్ ద్వారా మరియు విదేశములలోని వారు వారి కాలమానం ప్రకారం ఉదయం గం॥ 7- 30 ని॥లకు జప సంకల్పంలో లైవ్‌లో పాల్గొనవచ్చును.

ఈ మంత్ర సేతువు ద్వారా యజ్ఞంలో భాగస్వాములు కాదలచిన వారందరూ ఆ సమయాలకు నిష్ఠగా శుచిస్నాతులై పాల్గొనవచ్చును.

*యత్రాష్టాక్షర సంసిద్ధో మహాభాగో మహీయతే ।*
*న తత్ర సఞ్చరిష్యన్తి వ్యాధి దుర్భిక్ష తస్కరాః ॥*

ఎక్కడైతే ఈ మంత్రము భక్తి, శ్రద్ధలతో జపించే వ్యక్తి ఒక్కడైనా ఉంటాడో, అక్కడ వ్యాధులు కానీ, దుర్భిక్షములు కానీ, దొంగతనములు కానీ ఉండవు. అందుకే లోకమంతా బాగుండాలని సంకల్పిస్తూ మనం కూడా ఈ మంత్ర సేతువులో పాల్గొందాం.

ఈ మంత్ర సేతువులో పాల్గొనువారు తప్పక ఈ దీక్షకు ప్రధానాంశం హోమ-తర్పణ-అర్చన-తదీయారాధనముల నిమిత్తమై వారి వారి దేశమునకు చెందినట్లుగా ప్రతినిత్యము జపము పూర్తికాగానే 11 రూ॥లను ( డాలర్లను / దీనారములు మొ॥నవి) తమ తమ గృహములో దైవసన్నిధిలో ఉంచి, 54 రోజుల పాటు సాగే ఈ అర్ధాష్టోత్తరశతాహ్నిక దీక్ష క్రతువు పూర్తికాగానే మన ఆచార్యులు చేసే వివిధ సేవాకార్యక్రమాలకై ఈ క్రింది బ్యాంక్ అకౌంట్స్ లకు పంపగలరు.

## FOR INDIAN

Account Name : Jeeyar Integrated Vedic Academy

Account number : 209710100004191

IFSC code : UBIN0820971

Bank Name : Union Bank of India

Bank Address : JIVA Campus

To participate

## FOR ABROAD

Account Name : JEEYAR EDUCATIONAL TRUST

Account Number : 40109028448

Account Type : FCRA Savings A/c

Bank Name : State Bank of India

Bank Address : New Delhi Main Branch (NDMB)
FCRA Cell, 1st Floor, 11, Sansad Marg, New Delhi - 110001

Branch Code : 00691

IFSC Code : SBIN0000691S

WIFT Code : SBININBB104

Bank Email : fcra.00691@sbi.co.in

Telephone : 011-23374392, 23374390, 23374143, 23374213

ఈ ద్రవ్యము ధర్మ ఆచరణకై , భక్తుల, సమాజ సేవకై వినియోగ పడుతుంది.

ఈ మంత్ర సేతువు అయినా, ద్రవ్య హేతువు అయినా, మన జపసిద్ధి, ధర్మ సమృద్ధికై అని గ్రహించవలసి యున్నది.

మంత్ర సేతువులో పాల్గొనదలచినవారు chinnajeeyar.org / vtsbharath.org వెబ్ సైట్ లో రిజిస్ట్రేషన్ ఫామ్ ద్వారా మీ వివరాలను నమోదు చేసుకోగలరు.

శ్రీమతే నారాయణాయ నమః జై శ్రీమన్నారాయణ ! శ్రీమతే రామానుజాయ నమః

## నిత్య కార్యక్రమములు

(4-8-2026 నుండి 27-9-2026 వరకు)

### ప్రతినిత్యం

| | |
|---|---|
| ఉ॥గం॥ 06-30 లకు | విష్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, యాగశాలలో ఆరాధన ఆరంభము |
| ఉ॥ గం॥ 07-30 ని॥లకు | లైవ్ ద్వారా అష్టాక్షరీ జప సంకల్పము |
| మ॥ గం॥ 12-00 ని॥లకు | నిత్య పూర్ణాహుతి, శ్రీలక్ష్మీనృసింహ తిరుక్కళ్యాణం, తదీయారాధన |
| సా॥ గం॥ 06-30 లకు | శ్రీ విష్ణుసహస్రనామ స్తోత్రము సామూహిక పారాయణము |
| సా॥గం॥ 07-00 ని॥లకు | లక్ష్మీపూజ, ద్వయమంత్ర అనుసంధానము, భజన కార్యక్రమము. |
| రా॥ గం॥ 07-30 ని॥లకు | లైవ్ ద్వారా విదేశాలలో ఉండే వారికి అష్టాక్షరీ మంత్ర జప సంకల్పము |
| రా॥ గం॥ 08-00 లకు | తదీయారాధన |

## విశేష కార్యక్రమములు

29-7-2026 - గురుపూర్ణిమ కార్యక్రమము, శ్రీశ్రీశ్రీ దేవనాథరామానుజ జీయర్ స్వామి వారి చాతుర్మాస్య దీక్షారంభము.

26-9-2026 సా॥ - శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి వారు వీర రాఘవ రామానుజ కూటం, శ్రీరంగం వేంచేస్తారు.

27-9-2026 ఉ॥ - తీర్థ గోష్ఠి , శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో మహా పూర్ణాహుతి, శాంతి కళ్యాణం

### కైంకర్య వివరములు

| | |
|---|---|
| 54 రోజులు పూర్తియాగ యాజమాన్యం | - రూ॥ 1,08,000 |
| 27 రోజుల యాజమాన్యం | - రూ॥ 54,000 |
| 14 రోజుల యాజమాన్యం | - రూ॥ 27,000 |
| 7 రోజుల యాజమాన్యం | - రూ॥ 11,000 |
| 1 రోజు యాజమాన్యం | - రూ॥ 5,000 |

### తదీయారాధన

| | |
|---|---|
| 11 మందికి, 1రోజుకు | - రూ॥ 1,100 |
| 108 మందికి, 1రోజుకు | - రూ॥ 11,000 |

### అర్చన

| | |
|---|---|
| 1రోజుకు | - రూ॥ 100 |
| 54 రోజులకు | - రూ॥ 5,000 |



జీయర్ సంస్థలు, శ్రీరామనగరం, ముచ్చింతల్

వివరములకు సంప్రదించగలరు ఫోన్ - 8333078468, 9493742951, 9553549971

మీ సమర్పణ వివరాలను మొదటి రెండు నంబర్లకు వాట్సప్ ద్వారా తెలియజేయగలరు